విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మచిలీపట్నం రైల్వే స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నంలో నూతనంగా నిర్మించిన రైల్వేస్టేషన్‌లో కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి సోమవారం ప్రారంభించారు. రూ.342 కోట్లతో రైల్వేస్టేషన్ నిర్మాణం చేసిన అనంతరం మొట్టమొదటి రైలు ఇక్కడ నుండి వెళ్లడం చాలా ఆనందంగా ఉందని ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మచిలీపట్నం రైల్వేస్టేషన్ మేనేజర్ నాగేశ్వరరావు వాహన పూజ చేసి, జెండా ఊపి రైల్ ప్రారంభించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి రైల్వే డంబ్లింగ్ నిర్మాణ పనులు, నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

బందర్ రైల్వేస్టేషన్ అభివృద్ధికి టీడీపీ హయాంలోనే పునాది

రైల్వేస్టేషన్ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ హయాంలోనే పునాది పడిందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పంచికర్ల కాశీ విశ్వనాథం తెలిపారు. టీడీపీ నాయకులు రైల్వేస్టేషన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేలు లేకుండా రైల్వే స్టేషన్‌లో రైళ్లను ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం చూస్తుంటే ప్రజల పట్ల వీరుకున్న విజ్ఞత ఎటువంటిదో అర్థమవుతుందని వైసీపీ ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. కొత్త రైల్వే స్టేషన్లో కొండవీటి రైళ్లను ఏ విధమైన అరబాటం లేకుండా ప్రారంభించడానికి ఆయన తూర్పారబట్టారు. 2014లో అప్పటి పార్లమెంట్ సభ్యులైన కొనకళ్ళ నారాయణరావు రూ.342 కోట్లతో బందర్ రైల్వేస్టేషన్‌ని అభివృద్ధి కోసం మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇంతియాస్ పాషా, బత్తిన దాసు, ఒక్కపట్ల శ్రీనివాస్‌రావు, లంకె హరికృష్ణ, భాష, సీతారామయ్య, లంకి శెట్టి నీరజ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎఫ్ఆర్ సిస్టంను రద్దు చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఏపీఎఫ్ఆర్ సిస్టంను రద్దు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అందజేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఏపీఎఫ్ఆర్ సిస్టంను పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను కూడా వారి మొబైల్ ద్వారా ప్రతిరోజు నాలుగు సార్లు లొకేషన్‌లో అటెండెన్స్ తీసుకోవాలని ఇప్పటికే చాలా మునిసిపల్ కార్పొరేషన్లలో కమిషనర్లు కార్మికులకు హుకుం జారీ చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్లు వాడకం తెలియనీ కార్మికులు తమ అటెండెన్స్ పడుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఈ సిస్టంను కార్మిక సంఘాలుగా వ్యతిరేకిస్తూ ఇతర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కరపాటి సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ యర్రంశెట్టి ఈశ్వరరావు, కమిటీ సభ్యులు కరపాటి స్వామి, మన్నే గోపి పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా విషయంలో
ప్రజలను మభ్య పెడుతున్నారు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంతో పోరాడుతున్నట్లు రాష్ట్ర ప్రజలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మభ్యపెడుతున్నారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర తీవ్రంగా విమర్శించారు. ప్రత్యేక హోదా విభజన హామీల సాధన కోసం హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు జరుగుతున్న యువజన విద్యార్థి సంఘాల సమరయాత్ర సోమవారనికి మచిలీపట్నం చేరింది. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి రేవతి సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. అనంతరం జరిగిన సభలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు, కార్యదర్శి నక్కా లెనిన్‌బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్‌బాబు శివారెడ్డి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రాము పిడియస్యు నాయకులు భాస్కర్ గనిరాజు, సీపీఐ జిల్లా ఇంఛార్జి కార్యదర్శి టీ తాతయ్య ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనకోసం నిరంతరం పోరాడుతున్నామని చెప్పుకుంటూ, ప్రధానమంత్రికి వినతి పత్రాలు ఇస్తున్నామని చెస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను యువతను సీఎం జగన్ మభ్యపెడుతున్నారని అన్నారు. బందరు పోర్టు నిర్మాణం కలగానే మిగిలిపోయిందని, ఎన్నికలకు ముందు 25 ఎంపీ సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తామని చెప్పి ప్రత్యేక హోదా సాధించి నేడు అధికారంలో కూర్చున్న తర్వాత 32 మంది లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను కలిగి ఉండి కూడా ప్రధాని మంత్రి ఎదుట కేసుల భయంతో మోకరిల్లుతున్నారని విమర్శించారు. మాట తప్పను మడమ తిప్పను అని నేడు మాట తప్పి మడమ తిప్పి కేంద్రం దగ్గర మెడలు వంచారని విమర్శించారు. విద్యార్థి యువజన సంఘాలు చేపట్టిన బస్సు యాత్ర జరగకుండా చేసేందుకు పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకొని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని చివరకు యువజన విద్యార్థి సంఘాలు హైకోర్టు మెట్లెక్కి అనుమతి తీసుకుని బస్సుయాత్రను నిర్వహిస్తున్నాయని ప్రత్యేక హోదా సాధన విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఖరి ఏమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. విభజన సమయంలో రాష్ట్రానికి ఇస్తామన్న 11 రకాల యూనివర్సిటీల అభివృద్ధికి ఏ నిధులు కేటాయించలేదని అన్నారు. ప్రత్యేక హోదా సాధనతోనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని నూతన పరిశ్రమల ఏర్పాటుతో పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉందని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన కోసం విభజన విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటానికి అన్ని పార్టీలు ప్రజా సంఘాలు ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత భవిష్యత్తు అయిన ప్రత్యేకత సాధించుకోవడానికి జరుగుతున్న పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, నాయకులు మొదుమూడి నాగరాజు, ఓడుగు రత్నకుమారి, కే గగన్, కే వాసు, ఉపాధ్యక్షులు పి.పవన్‌కుమార్, ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ అశోక్ నవీన్, మణికంత, కీర్తి, రోహిత్, రాకేష్, పృథ్వి, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బాజీబాబు తెల్లాకులా, జనసేన నాయకులు బండి రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు కిరణం
మల్లుపెద్ది రామసుబ్బయ్య
రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర నాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : నిబద్ధతగల కమ్యూనిస్టు పార్టీ కిరణం కామ్రేడ్ మల్లుపెద్ది రామసుబ్బయ్య అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు. దివిసీమ కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు, వక్కలగడ్డ పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు మల్లుపెద్ది రామ సుబ్బయ్య 3వ వర్ధంతి మండల పరిధిలోని వక్కలగడ్డలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేంద్ర మాట్లాడుతూ కామ్రేడ్ రామసుబ్బయ్య నిబద్ధత గల కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, పేద ప్రజలందరివాడిగా వాడిగా ప్రశంసలందుకున్నారని కొనియాడారు. పార్టీ అగ్రనాయకులు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రామసుబ్బయ్య అనేక భూ పోరాటంలో కీలక భూమిక పోషించారని అన్నారు. వక్కలగడ్డ గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దటంలో పార్టీలకతీతంగా పనిచేసేవారిని కొనియాడారు. తను నమ్మిన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల కోసం కడవరకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా జీవితాన్ని గడిపారని తెలిపారు. వక్కలగడ్డ గ్రామాభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ మార్కు వేసిన రామసుబ్బయ్య ఈ తరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఆయన అహర్నిశలు కృషి చేసేవారన్నారు. దివి ఏరియా ప్రాంతం నుంచి కామ్రేడ్ కంఠమనేని అచ్యుతరామయ్య, కామ్రేడ్ ఏ.వి.గోపాలరావు వంటి ఎందరో కమ్యూనిస్టులను దివి తాలూకా ప్రాంతం అందించిందని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ కమ్యూనిస్టు పార్టీని, ప్రజా సంఘాలను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత పార్టీ నాయకులు రామసుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ముల్లు పెద్ద రత్నకుమారి, సర్పంచ్ వల్లూరు ఉమా, సీపీఐ అవనిగడ్డ నియోజకవర్గ సహాయ కార్యదర్శి గుత్తికొండ రామారావు, పాల కేంద్రం అధ్యక్షులు, మల్లుపెద్ది బోసు, సీపీఐ వక్కలగడ్డ గ్రామ శాఖ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మల్లుపెద్ది అజయ్ కుమార్, పాలడుగు రత్నకుమార్, మల్లుపెద్ది రాజా, హనుమానుల రాణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

'కుష్టు వ్యాధి'పై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : "మేమందరం విడిగాను, సమిష్టిగాను కృషిచేసి సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల గల వివక్షను, చిన్న చూపును తొలగించి వారిని ప్రధాన జనజీవన స్రవంతిలోకి అన్ని రకాల కృషి చేస్తాము"అని కూచిపూడి గ్రామపంచాయతీలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగిన స్పర్శ, కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెల్త్ సూపర్వైజర్స్ బి నాగేంద్రరావు, విజయ కుమారి, ఏ.ఎన్.ఎం. డి వసుంధర, సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శి కే ఆంజనేయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి వినోద్, ఆశా వర్కర్స్ విజయలక్ష్మి, జశాంక, శ్యామల, పద్మజాకుమారి పాల్గొన్నారు. మండలంలోని 15 సచివాలయాలలో ఏఎన్ఎంలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో మణికంఠ ప్రతిభ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో వక్కలగడ్డ గ్రామానికి చెందిన యువకుడు మురాల రాజశేఖర మణికంఠ తన సత్తా చాటి రజత, కాంస్య పతకాలను సాధించి గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రముఖులు యువకుడిని ఘనంగా సత్కరించారు. మారుమూల గ్రామంలో పుట్టిన మణికంఠ 66వ రాష్ట్రస్థాయిల స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్‌లో అండర్ 17 బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగులో రజకపతకం, 300 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించి వక్కలగడ్డ గ్రామ ఖ్యాతిని పెంచడాని పలువురు అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరి ఉమా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, పాలకేంద్రం అధ్యక్షులు మల్లుపెద్ది నాగభూషణరావు, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మల్లుపెద్ది రత్నకుమారి, గ్రామ ప్రముఖులు మల్లిపెద్ది అజయ్ కుమార్, నక్క శ్రీనివాసరావు, అనుమానుల రాణి కుమారి, పాలడుగు రత్నకుమార్, చిన్న కల్లేపల్లి సర్పంచ్ గుత్తికొండ రామారావు సత్కరించారు.

కుష్టువ్యాధి వ్యాధిగ్రస్థులపై వివక్ష వద్దు

విశాలాంధ్ర-మచిలీపట్నం : సమాజంలో కుష్టువ్యాధి వ్యాధిగ్రస్థులపట్ల వివక్ష చూపకూడదని వారిని జన జీవన స్రవంతిలోకి తేవడానికి అన్ని విధాల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జిల్లాలో కుష్టువ్యాధి నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టరు అధికారులతో ప్రతిజ్ఞ చేయించి పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కుష్టువ్యాధి సోకిన వారిని సమాజంలో వివక్ష ప్రదర్శించకూడదని ఈ మేరకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రేపే గ్రామదర్శిని నిర్వహిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. గ్రామదర్శిని ప్రత్యేకాధికారులు, మండల ప్రత్యేకాధికారులు గ్రామాలను సందర్శించి పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లు, ఆస్పత్రులు సందర్శించి వాటి పనితీరు పరిశీలించాలన్నారు. 3 విడతలుగా జిల్లాలో నిర్వహించిన గ్రామదర్శినిలో గుర్తించిన సమస్యలు నూరుశాతం పరిష్కరించాలన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రామదర్శిని సమీక్షిస్తామన్నారు. ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో 2015 సంవత్సరంలో నాలుగున్నర ఎకరాల భూమి కొనుగోలు చేశామని, ఇంత వరకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయలేదని అర్జీదారు మోకా రామలింగేశ్వరరెడ్డి స్పందనలో అర్జీ సమర్పించారు.

మహిళలు ఆత్మన్యూనతను వీడాలి : కృష్ణకళ

విశాలాంధ్ర-కూచిపూడి : మహిళలు ధైర్యం, పట్టుదల, మేధాశక్తి, విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని అదే సమయంలో ఆత్మ న్యూనత విడనాడినప్పుడే మహిళలు సమున్నత శక్తిగా ఎదగగలరనే అభిప్రాయాన్ని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సమత రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాటూరు కృష్ణకళ పేర్కొన్నారు. ఆమె పెదపూడి లో జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగ కన్వీనర్, పాగోలు రమేష్ బాబు ఇంటి వద్దసోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని గద్దలగుంట ఆరామ క్షేత్రంలో జన విజ్ఞాన వేదిక సమత మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ తరగతుల్లో తీసుకున్న నిర్ణయాలనుఆమె వివరించారు. 'అదృష్టందురదృష్టం' అనేవి వేరే ఎక్కడ ఉండవని, మనం చేసే పనిని బట్టే ఏదైనా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విజ్ఞానమంటేనే సత్యాల సమహారమని, అదే సైన్స్ అని వివరించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులపై ఈ శిక్షణా తరగతులలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు.

జగనన్న సారదులతో సమావేశం

విశాలాంధ్ర-పెడన : ఫిబ్రవరి ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీలో పెడన నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టాలని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ కోరారు. పట్టణంలో సోమవారం మార్కెట్ కమిటీ సమావేశ మంది రంలో నియోజకవర్గస్థాయి జగనన్న సచివాలయ కన్వీనర్లు, ముఖ్య నాయ కులు 400 మందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 76 సచివాలయాల్లో ఒక్కొక్క సచివాలయానికి ముగ్గురు చొప్పున కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, సీనియర్ కార్యకర్తలు మరియు సచివాలయాల కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీబీ చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గుడివాడ : టి.బి వ్యాధితో వ్యాదితో బాధపడతున్న చిన్నారి వైద్యం నిమిత్తం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి స్వగృహంలో ఈ మేరకు పట్టణానికి చెందిన కుటుంబానికి రూ.50వేలు అందజేశారు. వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ అధ్యక్షులు పాలడుగు వెంకట్రావుకు తండ్రి వియోగం

విశాలాంధ్ర-గుడివాడ : ప్రముఖ వైద్యులు, గుడివాడ ఐఎంఏ అధ్యక్షులు డా॥ పాలడుగు వెంకట్రావు తండ్రి డా॥ పాలడుగు కృష్ణమూర్తి సోమవారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న పాలడుగు కృష్ణమూర్తి మృతి చెందడంతో పట్టణంలోని పలువురు డాక్టర్లు పాలడుగు కృష్ణమూర్తి మృత దేహనికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోడూరు : మండల పరిధిలోని లింగారెడ్డిపాలెంలో గుర్రందావీదుకు చెందిన పూరిల్లు శనివారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదానికి గురికాగా ఆ కుటుంభానికి కోడూరు ఎ.ఎస్సై. ఆంజనేయులు 25కేజిల బియ్యం, నిత్యవసర సరుకులు, వి5రిపోర్టర్ కంచర్లపల్లి వెంకట నాంచారయ్య ద్వారా వారికి అందచేసారు.

హంసలదీవి సింధూ స్నాన ఏర్పాట్లుపై అధికారులు పర్యవేక్షణ

విశాలాంధ్ర-కోడూరు : పవిత్ర పుణ్యక్షేత్రం హంసలదీవిలో వేంచేసి యున్న శ్రీ రుక్మిణీ సమేత శ్రీసంతాన వేణు గోపాలస్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3వతేదీ నుండి 6వ తేది వరకు ఉన్నాయని, సింధూ స్నానాలు కోసం అలయ బందోబస్తు, తదితర అంశాలపై సోమవారం ఆలయ ఈవో సిహెచ్ సుధాకర్, తహశీల్దార్ లతీఫ్ ఫాషా, ఇన్‌చార్జి ఎండీఓ నాగ రేవతి,అవనిగడ్డ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్, ఆలయ గుమస్తా ఏడుకొండలు, ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సంకల్ప సిద్ధి మార్ట్‌కు నాకు సంబంధం లేదు
ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్

విశాలాంధ్ర-గన్నవరం : సంకల్ప సిద్ధి మార్ట్‌కు నాకు సండం లేదని గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ అన్నారు. వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ టి.డి.పి పార్టీ నాయకులు పట్టాభి, బచ్చుల అర్జునుడుపై గన్నవరం కోర్టులో పరువు నష్టం దావా వేశానాని తెలిపారు. తన పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, విజయవాడ సమీపంలో ఉన్న సంకల్పసిద్ధి మార్ట్ విషయంలో నాపై అనుచిత వ్యాఖ్యలు పట్టాభి, బచ్చుల అర్జునుడు చేశారని అన్నారు. విజయవాడలోని టీడీపీ కార్యాలయం నుండి పట్టాభి, బచ్చుల అర్జునుడు ఆ సంకల్ప సిద్ధి మార్ట్‌లో బినామీలు ద్వారా డబ్బులు సంపాదించి బెంగుళూరు ఆస్తులు కూడా బెట్టేమని అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలుగు తీసేందుకు బాలోత్సవం

విశాలాంధ్ర-గన్నవరం : విద్యార్థులలో సృజనాత్మ శక్తిని వెలుగు తీసేందుకు గన్న వరం బాలోత్సవం నిర్వహిస్తున్నామని గన్న వరం బాలోత్సవం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం గన్నవరం బాలికల జెడ్పీ హైస్కూల్‌లో ఆయన మాట్లాడుతూ గన్నవరంలో ఈ నెల 31వ తేదీ నుండి ఉంగుటూరు, బాపులపాడు మండలంలో ఉన్న జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు రెండు కేటగిరీలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు రిటర్డ్ అధ్యాపకులుగన్నే వెంకటరావు, యూటీవైఫ్ మాజీ జిల్లా కార్యదర్శి కర్రా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చుల అర్జునుడికి పరామర్శ

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడలోని రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ గన్నవరం టిడిపి ఇంచార్జి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడిని పెడన టీడిపి ఇంఛార్జి కాగిత కృష్ణ ప్రసాద్ పరామర్శించారు. అర్జునుడు కోలుకోవాలని సీనియర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు అల్లా గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అర్జునుడు కోలుకోవాలని పూజలు చేశారు.

పోలీసుల అదుపులో నూజివీడు హత్యకేసు నిందితుడు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఏలూరు జిల్లా నూజివీడు మండలం కొత్తూరు తండా గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన హత్య కేసులో నిందితుడిని ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ గ్రామంలో బాణావతు ఏసు అనే వ్యక్తిని ఇదే గ్రామానికి చెందిన లావూరి పోరియా కత్తితో హత్య చేసి, పరారైనట్లు ఫిర్యాదు నమోదయ్యింది. పోరియా విస్సన్నపేట అంబేద్కర్ సెంటర్‌లోని ఒక హోటల్‌లో బిరియాని తింటుండగా పోలీసులు గుర్తించి, అదుపులోకి తీసుకుని, విచారిస్తున్నట్లు తెలిసింది.

నిరుపేదలకు తానా సాయం

విశాలాంధ్ర-పెదపారుపూడి : తానా ఫౌండేషన్ సహకారంతో మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, పేదవారైనా టైలర్స్ కు కుట్టు మిషన్లు, వృద్ధులకు దుప్పట్లు, విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో నగదును, సోమవారం తానా అధ్యక్షులు యార్లగడ్డ వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జి వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కూచిపూడి నాగచైతన్య చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్ల మాట్లాడుతూ తానా సంస్థ యార్లగడ్డ వెంకటరమణ ఆధ్వర్యంలో అందిస్తున్న సహాయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో 8,656 మందికి పింఛన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని 16 సచివాలయాల్లో ఫిబ్రవరి 1వతారీకు(బుధవారం)న వైయస్సార్ ఫంక్షన్ కానుకగా 8,656 మందికి?2,34,20,500లను పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు ఎండిఓ జి సుధా ప్రవీణ్ సోమవారం వివరాలు వెల్లడించారు. మండలంలో అధికంగా923 మందికి పంపిణీ చేస్తుండగా తక్కువగా చినముత్తేవి సచివాలయంలో 369 మందికి ఆయా వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయించనున్నట్లు వివరించారు.

అర్హులకు పథకాలు అందేలా చూడాలి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వివిధ గ్రామాలలో నివశిస్తున్న ప్రజలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పదకాలు అందేలా చర్యలు తీసుకొవాలని ఎంపీడీఓ దారపు శ్రీనివాస్ సోమవారం చెప్పారు.స్వామిత్ర సర్వే, జగనన్న లే అవుట్, పంచాయతీలకు సంబంధించిన వివిధ రకాల పన్నుల వసూలు విషయంలో కార్య దర్శులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

కొండాలమ్మ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో కానుకల హుండీని లెక్కించగా రూ.22.35 లక్షలు వచ్చిందని కార్య నిర్వాహణాధికారి కానూరి సురేష్ సోమవారం చెప్పారు. 57 రోజులకు ఆదాయం లభించిందని ఆయన అన్నారు. కొండాలమ్మ దత్తత ఆలయమైన రెడ్డిపాలెం అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో కూడా కానుకల హుండీని లెక్కించగా 58 వేల 854 రూపాయలు వచ్చాయని సురేష్ వివరించారు.

సమస్త మానవాళికి గాంధీయే మార్గం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రపంచవ్యాప్తంగా గాంధీజీ సిద్ధాంతాలపై అధ్యయనం జరుగుతుందని, ప్రస్తుత అశాంతి పరిస్థితులలో గాంధీయే మార్గం అని గాంధీ మెమోరియల్ చైర్మన్ డాక్టర్ తోటకూర ప్రసాద్ అన్నారు. సోమవారం అవనిగడ్డ గాంధిక్షేత్రంలో మహాత్మా గాంధీ 75 వ వర్ధంతి సందర్భంగా గాంధిక్షేత్రం కమిటీ, గ్రామీణ యువజన వికాస సమితి, దివిసీమ లలిత కళా సమితి, దివిసీమ బాలానంద సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "గాంధీయే మార్గం" గ్రంధావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అమెరికాలో గాంధీ సిద్ధాంతాలకు ప్రాచుర్యం ఎక్కువగా ఉందని, అనేక విశ్వవిద్యాలయాల్లో గాంధీతత్వంపై పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధిక్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కె.చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు, ప్రముఖ రంగస్థల కళాకారుడు పుప్పాల ఆంజనేయులు, దిరిశం వెంకట్రావ్, యలవర్తి చిన్నా, విశ్వనాథుని మురళీకృష్ణ, పరిమిశెట్టి బాబు, గుడివాక నరహరి పాల్గొన్నారు.

14 మంది ఎస్. జి.టి. ఉపాధ్యాయులకు 'పని సర్దుబాటు' బదిలీలు.

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో"పని సర్దుబాటు"కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ పాఠశాలల నుంచి 14 మంది ఉపాధ్యాయులను ఎంఈఓ నారేపాలెంశివశంకరరావు బదిలీ చేశారు. ఆ ఉపాధ్యాయులందరూ సోమవారం తమ కేటాయించిన పాఠశాలలో విధులకు హాజరైనారు. కూచిపూడిలోని శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ ఎలిమెంటరీ విభాగం నుంచి ఎంఎల్ మంజూష మత్రాసుపాలెం ఎలిమెంటరీ స్కూలుకి, ఎస్. విజయలక్ష్మి వేములమడ శివారు కుంపటి వానిగూడెం ఎలిమెంటరీ పాఠశాలకు, ఎస్ శివలక్ష్మి బార్లపూడి (ఏ ఏ) పాఠశాలకు బదిలీ అయినారు. కాగా ఎస్. శివలక్ష్మి ప్రధానోపాధ్యాయులు మునిబోయిన శ్రీనివాసరావుకు జాయినింగ్ ఆర్డర్.పత్రంఇచ్చి విధులు నిర్వహించారు. అలాగే కాజ ఎంపీ ఎలిమెంటరీ (ఆర్) పాఠశాల నుంచి 3 ఉపాధ్యాయులు, పెడసనగల్లు ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల నుంచి 1,భట్లపెనుమర్రు ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల నుంచి2, కోసూరు ఎలిమెంటరీ పాఠశాల నుంచి 2, చినముత్తేవి (ఆర్) ఎలిమెంటరీ పాఠశాల నుంచి 1 టీచరు పని సర్దుబాటు బదిలిపై మండలంలో కేటాయించిన పాఠశాలల్లో విధులకు హాజరు అయినారు.

సరుకు రవాణాతో రూ.3257.18 కోట్ల ఆదాయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు ఇంకా 63 రోజుల ముందుగానే వార్షిక సరుకు రవాణా ఆదాయాల లక్ష్యమైన రూ.3257 కోట్లను అధిగమించడంతో రికార్డ్ నమోదు చేసుకుంది. డివిజన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు దాదాపు 28.01 మిలియన్ టన్నుల (ఎమ్‌టి) సరుకును లోడ్ చేసింది.30.100 మిలియన్ టన్నుల సరుకు రవాణా వార్షిక లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం కలుగుతుంది.అన్నీ లైన్‌లో,లోడింగ్ అంచనాలతో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం స్థూల ఆదాయంలో మరోసారి రూ.5000 కోట్ల మార్కును అధిగమించడానికి సిద్ధంగా ఉంది.ఈ అత్యుత్తమ అత్యధిక ఆదాయాలు 2018-19 సం.లో నమోదు చేయబడిన రూ.5136 కోట్లు.సరుకుల వారీగా బొగ్గు ప్రధాన కంట్రిబ్యూటర్, డివిజన్ నుండి వివిధ గమ్యస్థానాలకు రవాణా చేయబడిన సరుకులో దాదాపు 52% వాటా ఉంది. దాదాపు 15.12 ఎమ్‌టి బొగ్గు రవాణా చేయబడింది.దాదాపు 6 ఎమ్.టి ఎరువులు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లోడ్ చేయబడిన రెండవ అత్యధిక సరుకు. ఫీల్డ్,డివిజనల్ బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ బృందాల కృషితో సాధించారు. ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబు మాట్లాడుతూ ఈ అరుదైన ఘనత సాధించడంలో కమర్షియల్ సిబ్బంది కృషి, కృషిని కొనియాడారు. కరోనా మహమ్మారి ఉన్న ఉత్తమ ప్రదర్శనలలో ఒకటిగా ఉందన్నారు.

జిల్లాలో జగనన్న చేదోడు లబ్ధిదారులకు రూ.10.79 కోట్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం : రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్ల వృత్తుల వారికి జగనన్న చేదోడు పథకంతో వారి ఆర్థికాభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా, వినుకొండ నుంచి రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్లకు జగనన్న చేదోడు మూడవ విడత లబ్ధిదారులకు బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా నుంచి కలెక్టర్ పి.రంజిత్ బాషా వర్చువల్ గా పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జగనన్న చేదోడు పథకంతో 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏటా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నేడు అందించిన సాయంతో కలిపి ఇప్పటికి ఒక్కొక్కరికి రూ.30 వేల ఆర్థిక సహాయం అందించింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2020-21 సంవత్సరంలో మొదటి విడతగా 29,827 మంది లబ్ధిదారులకు రూ.29.83 కోట్లు, 2021-22. సంవత్సరంలో రెండవ విడతగా 28,448 మంది లబ్ధిదారులకు రూ.28.45 కోట్లు, 2022-23 సంవత్సరానికి మూడవ విడతగా 10.788 మంది లబ్ధిదారులకు రూ.10.79 కోట్లు వారి ఖాతాలకు జమ చేసింది. వచ్చిన నగదుతో ఆయా వృత్తుల వారికి అవసరమైన పరికరాలు, మెటీరియల్ కొనుగోలుకు ఉపయోగించుకో వాలని కలెక్టర్ కోరారు. తాతినేని పద్మావతి, సోషల్ వెల్ఫేర్ డీడీ కె.సరస్వతి, బీసీ వెల్ఫేర్ డీడీ లక్ష్మీదుర్గ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఫణీ దూర్జేటి, ఇతర అధికారులు, లబ్దిదారులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

కృష్టి వ్యాధి రహిత సమాజంగా మార్చేదాం

విశాలాంధ్ర-గన్నవరం : కృష్టి వ్యాధితో పోరాడుదాం - కృష్టి వ్యాధిని నిర్మూలిదాం అని హెల్త్ సూపరవైజర్ డి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గన్నవరం పంచాయతీ కార్యాలయం లోగల సచివాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆశ వర్కర్లకు ఏ ఎన్ యంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మన గ్రామాలలో ఏ ఎన్ యంలు ఆశలు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నారని తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

మున్సిపల్ కార్మికులను విధుల నుంచి తొలగించే కుట్రే

ఫేస్ రీడింగ్ సిస్టం

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులు వారు విధులు నిర్వహించే ప్రాంతాల నుండి రోజులో నాలుగుసార్లు తమ స్మార్ట్ ఫోన్‌లో ఫేస్ రీడింగ్ తీయాలనే నిబంధన పెట్టటం, స్మార్ట్ ఫోన్లు ఉపయోగించడం తెలియని నిరక్షరాస్యులైన కార్మికులను మానసిక ఒత్తిడికి గురిచేసి, క్రమేనా వారంతట వారే వారి విధుల నుండి పారిపోయే విధంగా కుట్ర చేయడమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం కార్మికులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో మంచి రోజులు వస్తాయని ఆశతో అత్యంత నికృష్టమైన పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యానికై పాటుపడుతున్న కార్మికులపై ఈ అనాలోచిత విధానాలను ప్రవేశపెట్టడం అమానుషమని, ఆ కార్మిక కుటుంబాల బతుకులను బజారుపాలు చేయడమే అవుతుందని కోటేశ్వరరావు అన్నారు. రిపబ్లిక్ డే నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలపై ప్రభుత్వం స్పందించి ఉద్యమం తీవ్రతరం కాకముందే ఏపీఎఫ్ఆర్ఎస్‌ను ఉపసంహరించుకోవాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్ మున్సిపల్ కార్మికులంతా సమిష్టిగా ఉద్యమించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి సుబ్బారావు, టి నరసింహారావు, టిదుర్గారావు, తిరుపతిరావు, రామారావు, కృష్ణ, శ్రీరామ్ దుర్గ, నాగమణి, అంజమ్మ, రమణ, తదితరులు నాయకత్వం వహించారు.

2న మహిళా సమాఖ్య మహాసభలు

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) విజయవాడ 9, 14 డివిజన్ శాఖల మహాసభ ఫిబ్రవరి 2వ తేదీన పటమటలంకలో జరుగుతుంది. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యత్వాలు చేర్పిస్తున్న నగర నాయకురాలు లంక నాగమణి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టడానికి బాధిత మహిళలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ వారి సమస్యలు తీర్చడానికి నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ మహిళా సమాఖ్య సభ్యత్వ రుసుం వసూలు చేశారు. మహిళా సమాఖ్య చేసే కార్యక్రమాలకు సహకరిస్తూ అనేకమంది మహిళలు సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దోనేపూడి రూపాదేవి, బొమ్మిడి రమ, నడకుదుటి విజయలక్ష్మి, కెల్లారవణమ్మ, నడకుదుటి ఉమామహేశ్వరి, కొవ్వూరి శ్రీలత, బర్లా నాగేంద్రం, లంక ఆదర్శ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సమరయాత్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు సాగుతున్న ప్రత్యేక హోదా సమర యాత్ర సోమవారం మధ్యాహ్నం పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని గంగూరు సెంటర్ వద్దకు చేరుకుంది. సీపీఐ జిల్లా ఇంఛార్జి కార్యదర్శి టి తాతయ్య, సీనియర్ నాయకులు మేరుగు విజయ్‌కుమార్‌లు స్వాగతం పలికారు. సమరయాత్రకు సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రం విభజనతో విద్యా ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని అన్నారు. రాష్ట్ర రాజధాని శంకుస్థాపన సమయంలో ప్రధానమంత్రి కేవలం నీరు, మట్టి ఇచ్చి మోసం చేశారని అన్నారు. విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేట్ పరం చేస్తున్నారని, కడప ఉక్కు పరిశ్రమకు మోక్షం రాలేదని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర సాగుతూ ప్రజల్ని చైతన్య పరుస్తూ ఉన్నామని వివరించారు. సమర యాత్రకు స్వాగతం పలికిన వారిలో జిల్లా సీపీఐ ప్రజాసంఘాల నాయకులు మోతుకూరి అరుణకుమార్ మున్నంగి నరసింహారావు తదితరులు ఉన్నారు. యాత్రలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఎన్ లెనిన్‌బాబు, పి రాజేంద్రబాబు, కే శివారెడ్డి, జాన్సన్‌బాబు, కే భాస్కర్, గనిరాజు, వై. రాము, రామన్న, అశోక్, ప్రసన్న తదితరులు ఉన్నారు. అక్కడి నుంచి విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద సమరయాత్ర చేరుకుంది. అక్కడ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వామపక్ష పార్టీల శ్రేణులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి బస్ ముందు బైక్‌ర్యాలీగా రాఘవయ్య పార్కు సమీపానికి చేరుకున్నారు. అనంతరం ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహించారు. ఈ సభలో అల్లూరి సీతారామరాజు మేనల్లుడు సత్యనారాయణ రాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజకీయ ప్రముఖులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సాధించే వరకు సమరయాత్ర ఆగదు

విశాలాంధ్ర-గన్నవరం : ప్రత్యేక హోదా విభజన హామీలు వెంటనే అమలు చేయాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కమాల ఉమామహేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యక్ష హోదా విభజన హామీలు నెరవేర్చాలని హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు అఖిలభారత యువజన సమాఖ్య తలపెట్టిన సమరయాత్ర సోమవారం గన్నవరం గాంధీబొమ్మ సెంటర్‌కు చేరుకుంది. వారికి సీపీఐ గన్నవరం నాయకులు సాంఘిక భావం తెలిపారు. సీనియర్ నాయకులు పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజాలులను యువతను సీఎం జగన్ మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు నందం భూషణరావు, వేమూరి సుందరవు, వినుకొండ కిరణ్,కంకిపాడు కిరణ్, కటవరపు మోహనరావు, రేమల్లి రాజేష, చాగంటిపాటి వెంకటేశ్వరవు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలు ఒకే డిపార్టుమెంట్ పరిధిలో పనిచేసేలా చూడాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్ర ప్రభుత్వం ఏఎన్ఎంలు రెండు డిపార్ట్‌మెంట్‌ల ఆధ్వర్యంలో కాకుండా ఒకే డిపార్ట్‌మెంట్ కింద తమ విధులు నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణ మూర్తి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయ ఏఎస్ఎం/హెల్త్ సెక్రటరీస్ సంఘం ఏఐటీయూసీ తరపున సోమవారం హెల్త్ కమిషనర్ నివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్సీ వెంటనే అమలు చేయాలని కోరారు. మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారికి ట్రాన్స్‌ఫర్ అవకాశం కల్పించాలి. 30 రకాల యాప్‌లను తగ్గించాలన్నారు. గేడ్ 2 ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. సమస్యలు అన్నీ సానుకూలంగా విన్న కమిషనర్ నివాస్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి, సహాయ కార్యదర్శి రాజకుమారి, గౌరవ సలహాదారు పి.యల్ నరసింహులు పాల్గొన్నారు.

46వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడులోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 46వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామస్తులు సోమవారం పాల్గొన్నారు. 46వ రోజున రిలే నిరాహార దీక్షలో పాలపాటి బుజ్జి,షేక్ జాంతార్,షేక్ లాల్ బి,పాల్వాయి పద్మ,షేక్ మాలిమ్,షేక్ మీరాబి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

బీజేపీ పాలనకు 2024లో సమాధి కడదాం

- భిన్నత్వంలో ఏకత్వపు భారతీయ సంస్కృతి కాపాడుకోవడం కోసం
- ఆర్ఎస్ఎస్ సాంస్కృతిక ఫాసిజాన్ని ఓడిద్దాం
- ఆంధ్రుల హక్కు విశాఖ హక్కును రక్షించుకుందాం
- భారత్ బచావో ఆంధ్ర ప్రదేశ్ సదస్సు పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక దాసరి నాగభూషణరావు భవనంలో భారత్ బచావో ఆంధ్రప్రదేశ్ సదస్సు విజయవంతంగా జరిగింది. ప్రజాస్వామికవాది మాసియాంగ్ నేతృత్వంలో భారత రాజ్యాంగ ప్రియాంబుల్ సామూహిక పఠనంతో సభ ప్రారంభమైంది. భారత్ బచావో రూప శిల్పులో ఒకరైన డాక్టర్ గోపీనాథ్ ఉద్యమ ఆశయాలు లక్ష్యాలు వివరించారు. అనంతరం జరిగిన సభలో వక్తలు ప్రసంగిస్తూ మత రాజ్యం ప్రజాస్వామ్య భావనకు శత్రువు అనీ, ఆ లక్ష్యం తో ప్రస్తుత రాజ్యాంగ సంస్థలు అన్నింటినీ విధ్వం సం చేస్తున్న బీజేపీని 2024 సాధారణ ఎన్నికల్లో ఓడించక పోతే భారత దేశ అస్తిత్వానికే పెను ప్రమాదం ఏర్పడుతుందని వక్తలు అందరూ ఏకాభిప్రాయాన్ని ప్రకటించారు. ఆర్ఎస్ఎస్ బీజేపీ నిజస్వరూపాన్ని దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయి వరకూ ప్రచారం చేయటానికి అందరం ఏకం అవుతామని సదస్సులో పాల్గొన్న అన్ని పార్టీల సంఘాల నాయకులందరూ ప్రకటించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ప్రకటించి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకోవడానికి జరుగుతున్న ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేయాలని వక్తలు, ప్రతినిధులు అందరూ ప్రతిన బూనారు. 2014లో ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగము భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మెజారిటీ తో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి స్వేచ్ఛ సమానత్వం న్యాయం సౌభ్రాతృత్వం సెక్యులరిజం విలువలను పీఠిక గా కలిగివున్న భారత రాజ్యాంగం కు విరుద్ధంగా పరిపాలన సాగిస్తోంది. యావత్తు దేశసంపదను అదాని, అంబానీ లాంటి క్రోని పెట్టుబడిదారులకు, బహుళజాతి కంపెనీలకు దారాదత్తం చేస్తూ అన్ని మతాల సాధారణ భారత ప్రజల జీవితాలను మోడీ పాలన అతలాకుతలం చేస్తున్నది. ఈ దుష్ట పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాల పెనుగాలుల వీచటం మొదలైందన్నారు. వీటిని పక్కదారి పట్టించడం కోసం మనువాద కౌటిల్య రాజ్యపు నాగపూర్ హెడ్ క్వార్టర్ మెజార్టీ ప్రజల మతంగా గా ఉన్న హిందూ మతానికి ముస్లింల వల్ల మహా ప్రమాదం ఉందని వారి లక్షలాది కార్యకర్తల ద్వారా తప్పుడు ప్రచారం సాగిస్తూ దేశంలో మత ప్రాతిపదికన అల్లకల్లోలం సృష్టిస్తున్నదని ఆరోపించారు. ఈ సభలో సంయుక్త కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకుడు వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ నూర్ అబ్దుల్ బాషా, ప్రముఖ బుద్ధిష్ట్ బొర్రా గోవర్ధన్, ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకులు నరసింహారెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు నాయకులు అక్కినేని వనజ, విముక్తి చిరుతల కచ్చి రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, సీపీఐ(ఎం) నాయకుడు ఉమామహేశ్వరరావు, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకుడు అబ్దుల్ సుభాన్, యంసీపీఐ(యు) పొలిట్బ్యూరో సభ్యుడు ఉపేందర్ రెడ్డి ద్రావిడ సమ్మేళనం చైర్మన్ ఆకురాతి మురళీకృష్ణ, కుల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు ఇండ్ల ప్రభాకర్, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి నైనాల శెట్టి మూర్తి, ఎస్ యు సి ఐ(సి) నాయకుడు సుధీర్, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు మన్నవ హరి ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) ప్రజా పోరు నాయకుడు పాటిబండ్ల కోటేశ్వరరావు, లాల్-నీల్ మైత్రి కార్యకర్త రేకా క్రిష్ణార్జున, ముస్లిం మేధావుల వేదిక అధ్యక్షుడుఖాన్ యజ్దాని డన్నీ, వివిధ హక్కుల సంఘాలు, రచయితల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు మొత్తం 25గురు ఈ సభలో ఉపన్యసించారు. ఉదయం సభకు ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు గంగా భవాని, కార్యదర్శి కాటం నాగభూషణం, మధ్యాహ్నం సభకు ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు సీతామహాలక్ష్మి, కార్యదర్శి పి.వి.రమణారెడ్డి అధ్యక్షత వహించారు.సదస్సుకు రాష్ట్రంలోని 16 జిల్లాల నుంచి రెండు వందల ఎనభై మంది ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీఆర్) జాతీయ అధ్యక్షుడు సి.భాస్కరరావు సమన్వయం చేశారు.

ఏఐవైఎఫ్ 18వ డివిజన్ శాఖ 1వ మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 18వ డివిజన్ కమిటీ 1వ మహాసభ కృష్ణలంక చలసాని నగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్ చలసాని వెంకటరత్నం హాలులోని సీపీఐ సీనియర్ నాయకులు అమరజీవి అంబడిపూడి చిన్న పాతపాటి సభా ప్రాంగణంలో సోమవారం జరిగింది. ఈ మహాసభను పార్టీ నగర నాయకులు బెవర శ్రీను స్వాగతోపన్యాసంతో ప్రారంభించారు. 18వ డివిజన్ శాఖ ఏఐవైఎఫ్ నాయకులు పాశం ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు నగర ఏఐవైఎఫ్ నుండి అలీ, సాయి పాల్గొనగా, ప్రజానాట్యమండలి నగర నాయకులు నజీర్ హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు 17, 18 డివిజన్‌ల ఇన్‌ఛార్జ్ సంగుల పేరయ్య, 18వ డివిజన్ కార్యదర్శి అంబడిపూడి మోహన్‌కుమార్, సహాయ కార్యదర్శి గుంజా క్రాంతి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు జల్ది చిన్నారావు, గుంజా గోపాలం, దారా మల్లేశ్వరరావు, ఊస్తేల రాహేల్‌బాబు హాజరయ్యారై నేటి దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక నేపథ్యంలో యుజన సంఘాలు, యువజన నాయకులు, కార్యకర్తల కర్తవ్య ప్రాధాన్యతపై ప్రసంగించారు. డివిజన్ నుండి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

18వ డివిజన్ ఏఐవైఎఫ్ నూతన కమిటీ

నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా పాశం ఆంజనేయులు, అధ్యక్షులుగా ఎస్‌కే.నజీర్, ఉపాధ్యక్షులుగా కూరాకుల మునేష్, కార్యదర్శిగా గుంజా క్రాంతికుమార్, సహాయ కార్యదర్శిగా సంగుల నాగబాబు, కోశాధికారిగా మేఢెభోయిన వెంగళరావు, మరో 9 మందితో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉరుసు మహోత్సవాలకు సీపీ క్రాంతిరాణా ఆహ్వానం

విశాలాంధ్ర-కొండపల్లి : కొండపల్లిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గాలో నేటి నుండి జరుగుతున్న ఉరుసు మహోత్సవాలకు హాజర అవ్వాలని కోరుతూ షా బుఖారి బాబా నిత్యాన్నదాన నిర్వాహకులు, సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా కు ఆహ్వానాన్ని అందజేశారు. విజయవాడలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట షాబుఖారి బాబా భక్త బృందం పాల్గొన్నారు.

టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్దిదారులకు న్యాయం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 51 డివిజన్ కొండ ప్రాంతంలో పోతిన అదెయ వీధి, వడ్డెర వారి వీధి, చొక్కెర పాపయ్య వీధి, పడాల దాలప్ప వీధి, పోతన శ్రీనివాసరావు వీధులలో సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ పార్టీ కార్యదర్శి దాసిన నారాయణరావు, సింగరాజు సాంబ శివ రావు, దుర్గాసి రమణమ్మ, ఆకుల యేసు, రమేష్, అప్పారావు, రామనాయుడు పాల్గొన్నారు.

49వ డివిజన్‌లో:

సీపీఐ 49వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నన్నేసాహెబ్ వీధులో జగనన్న ఇళ్ల లబ్దిదారుల ఇంటికి వెళ్లి సంతకాలతో అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఫిబ్రవరి 22 వ తేదీన మహాధర్నా కార్యమానికి అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ 49వ డివిజన్ కార్యదర్శి బోర రామకృష్ణ, తిప్పా బత్తుల వెంకటేశ్వరావు, ఇప్పిలి రంగారావు, రాంబాబు, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

53వ డివిజన్‌లో:

సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో జగనన్న ఇళ్లు కోసం సంతకాల సేకరణ కార్యక్రమం నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు అధ్యక్షతన 53 వ డివిజన్ క్రాంతి యువజన సమైఖ్య కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పై ప్రజలలో నమ్మకం పోయిందన్నారు. పరిపాలన అంతా కక్ష పూరితంగా వుందన్నారు.అన్ని జిల్లా మండల కేంద్రలలో మా సంతకాల సేకరణ బృందాలకు లబ్దిదారులు బాధలు తెలుసుకోవటం ద్వారా అర్ధమైందన్నారు.స్టీలు, సిమెంట్ ధరలు విపరీతంగా పెరిగిపోయి, ప్రజలు ఇళ్లకోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఎందుకు ఉపయోగపడని పట్టాలు ప్రజల చేతుల్లో పెట్టి, ఇళ్లు ఊహల్లో వుంచటం దారుణమన్నారు.మన ప్రక్కన మంగళగిరి ఎమ్మెల్యే టిడ్కో లబ్దిదారులకు అందరికి ఇళ్లలోకి గృహప్రవేశం చేయించారన్నారు. మన నగరం ఏం పాపం చేసింది, మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా మన ఎమ్మెల్యే వెల్లంపల్లి, మల్లాది విష్ణు, జిల్లా మంత్రులూ నోరు తెరవకుండా చోద్యం చూస్తున్నారన్నారు. ఇది మీకు తగదని హితవు పలికారు. కేరళలో కమ్యూనిస్టుల ప్రభుత్వం 4 లక్షల 80 వేలు ఇస్తుంది, ఇదే తరహాలో జగన్నన్న ఇళ్ళకు కనీసం ఐదు లక్షలు ఇవ్వాలని, టిడ్కో లబ్దిదారులకు అందరికి ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 22 వ తేదీన మహాధర్నా కార్యమానికి డబ్బులు డిపాజిట్ చేసిన లబ్దిదారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ, నగర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఓర్సు భారతి 53వ డివిజన్ ,పార్టీ శాఖ కార్యదర్శి బియ్యపు కృష్ణారావు 37వ డివిజన్ పార్టీ కార్యదర్శిరాచాకుల శ్రీనివాస్, సీపీఐ నాయకులు పొట్నూరి చిన్నారావ్ మహిళా సమాఖ్య నాయకులు కొట్టు విజయలక్ష్మి బంక రూసీ, అజయ్ కుమార్ డి విజయ్ కుమార్ ఆర్ అప్పారావు బి నర్సాయమ్మ దుర్గా జ్యోతి షేక్ జమీత గూడెల లక్ష్మి, చిన్ని తదితరులు పాల్గొన్నారు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అర్జీలు అందజేశారు.

54-55 డివిజన్‌లలో:

54 - 55 సంయుక్త డివిజన్ల ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల లబ్దిదారుల తో సంతకాలు సేకరణ కార్యక్రమం వించిపేట ఆరు పంపుల సెంటర్ లో కార్యక్రమాన్ని సీపీఐ నగర పార్టీ సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ నేడు పలు డివిజన్లలో సంతకాల సేకరణ కార్యమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ని ప్రధాన డిమాండ్స్ తో జరిగే ఈ కార్యమానికి అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, నగర ఏఐటీయూసీ అధ్యక్షులు కె.ఆర్. ఆంజనేయులు, 54వ డివిజన్ కార్యదర్శి మురిగేషన్ రాము, 55వ డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రాము, 49వ డివిజన్ కార్యదర్శి బోరా రామకృష్ణ, గాడి రాము, పిట్టా అప్పారావు, ఏఐవైఎఫ్ నగర ఉపాధ్యక్షుడు లంకె సాయి, చేపూరి నాగేశ్వరరావు, రత్నం లూర్దునాధన్, రత్నం వరప్రసాద్, కంచర్ల భార్గవ్, గుజ్జారి అప్పారావు, పెద్దాడ బాబ్జీ, నాగెళ్ళ ప్రసాద్, సమితి విష్ణు,

తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు, పేటేటి రాజేశ్, సయ్యద్ అకీమ్, కొక్కిలిగడ్డ సత్యనారాయణ, కోరంకి చిన్నారావు, పోలాసి వెంకటేశ్వరరావు, పగిడికత్తుల సురేష్, పి.. రాజేంద్ర, పి. బన్ని, పి. నాని, బోళ్ళ వాసు, కర్రీ రాజేష్, తాటి వెంకట సాయి, తిరుమలశెట్టి త్రినాథ్, బటాని రాజు, షేక్ సిలార్ బాషా, గుటాల రవిషేఖర్, ఆలయం సెల్వరాజ్, రాము బాలపవన్ కుమార్, తుపాకుల అప్పారావు, రత్నం హరి, మురుగేష్ కార్తిక్, రామస్వామి శ్రావణ్, అర్కెట్ బాబీ, రామస్వామి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

51వ డివిజన్:

51 వ డివిజన్ ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల లబ్దిదారుల తో సంతకాలు సేకరణ కార్యక్రమం స్థానిక పోతిన ఆదయ్య వీధి కొండప్రాంతం లో సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. వడ్డెర వారి వీధి ,గర్రెగున్నయ్య వీధి, పోతున్న మల్లయ్య వీధి, వీధులు తదితర వీధులలో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, డివిజన్ కార్యదర్శి దాసిన నారాయణరావు, సంగరాజు సాంబశివరావు, దుర్గాసి రమణమ్మ, ఆకుల ఏసు, ఈ రమేష్, కరబోతు అప్పారావు,గోపి, పీతరాజు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ హౌస్‌లో రూ.1లక్ష మాయం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గెస్ట్ హౌస్‌లో రూ.1లక్ష మయమైన ఘటన సోమవారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రసాదంపాడుకు చెందిన తేజేశ్వరకుమార్ విదేశాల్లో ఉంటున్న రామకృష్ణ వద్ద సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. రామకృష్ణకు సంబంధించి గెస్ట్‌హౌస్ ప్రసాదంపాడులో ఉంది. బీరువాలో ఉంచిన రూ. 1లక్ష మయమైంది. బాధితుడి ఫిర్యాదుతో ఘటన స్థలానికి సీఐ కాశీవిశ్వనాథ్ పరిశీలించారు. పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

LOST OF PASSPORT

I, **AMARNATH MANGAM,** S/o. **Mangam Venkata Durga Ramprasad,** R/o. # 4-27-5, Rayapparaju Street, NearKoth Ammavari Temple, Chittinagar, Vijayawada-520 001, N.T.R. Dist., A.P. I have lost my **Original Passport bearing No. F 824861** issued **on 21-05-2004** and expiring **on 20-05-2014** and same was lost on **20-01-2023,** while I am travelling from House to Kaleswara Rao Market. I, found that my **Original Passport** was **misplaced.** I, searched a lot but not found. So, I, request the General Public, If any one found my passport please inform the same in above said address.

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు : ఏసీపీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ఒక వేళ బానిసైలు అయితే వారి కుటుంబం ఛిద్రం చేస్తుందని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన కలుగు దుష్పరిణామాలపై పి.బి.సిద్ధార్థ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లితండ్రులు అందరూ కలిసి ఈ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారి ఆటకట్టించడానికి ఎల్లవేళల సిద్ధంగా ఉన్నామని డ్రగ్ మాఫియాను అరికట్టడానికి ప్రజలు, విద్యార్థులు కలిసి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. అనంతరం మీ తల్లి దండ్రులు ఆకాంక్షలకు అనుగుణం గా ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించ్చారు. ఎస్.ఈ.బి. డి.ఎస్.పి. డి.ప్రభాకర్, టాస్క్ ఫోర్సు ఇన్స్పెక్టర్లు, శ్రీధర్ కుమార్, నాగ శ్రీనివాస్, యస్.ఇ.బి ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, స్వామినాథం, పోలీస్ సిబ్బంది, పి.బి.సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీ మహాత్ముని గౌరవించుకుందాం : జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : గాంధీ మహాత్ముడ్ని గౌరవించుకుందామని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. గాంధీ మహాత్ముని 75 వ వర్ధంతి ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. . మన నగరంలో కూడా సోమవారం గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రజలతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్మరించు కుంటూ వారి సేవలను కొనియాడుతున్నారని చెప్పారు. అయితే విజయవాడ నగరానికి ముఖ ద్వారంగా వున్న నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ప్రథమ మేయర్ టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త అన్నా హజారే చేతుల మీదుగా గాంధీ మహాత్ముని విగ్రహాన్ని ప్రతిష్టించి గౌరవించుకున్నాం అని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణ కోసమని ఆ విగ్రహాన్ని తొలగించటం జరిగిందన్నారు. విస్తరణ పనులు పూర్తిఅయినా తిరిగి విగ్రహాన్ని పెట్టే ప్రయత్నం చేయలేదన్నారు. సీపీఐ గా ఎతాము అనేక సార్లు అధికార్లకు వినతి పత్రాలు ఇచ్చి, తిరిగి మహాత్ముని విగ్రహం ప్రతిష్టించాలని విన్నవించామని పేర్కొన్నారు. ప్రస్తుతం గాంధీ మహాత్ముని విగ్రహం చెట్ల కుప్పల్లో, మట్టిదిబ్బల్లో రాజీవ్ గాంధీ పార్క్, ఎలక్ట్రికల్ రూం ప్రక్కన పెట్టి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీని అవమానించారని ఇది చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా సరే అధికారులు వెంటనే స్పందించి తిరిగి అదే స్థలంలో గాంధీ మహాత్ముని విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. తద్వారా జాతిపితను గౌరవించుకున్నవారమౌతమని కమ్యూనిస్టు పార్టీ గా విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు.

SWARNA SECURITIES LIMITED

CIN-L52520AP1990PLC011031, 27-1-102, 2nd Floor, Swarnalok Complex, Governorpet,VIJAYAWADA. Andhra Pradesh- 520002. swarnasecurities@rediffmail.com. Ph: 0866-2575928

STATEMENT OF CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 31ST DECEMBER, 2022

(Rs. In Lakhs)

Sl No.	PARTICULARS	Quarter Ended on		Year to date Figures on		Year Ended on
		31.12.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022
1	Total Income from Operations	30.02	30.06	90.02	89.82	120.15
2	Net Profit / (Loss) for the period (before tax.Exceptional and/or Extraodinary Items)	17.42	25.88	62.32	65.61	89.10
3	Net Profit / (Loss) for the period before tax.(after Exceptional and/or Extraodinary Items)	17.42	25.88	62.32	65.61	89.10
4	Net Profit / (Loss) for the period after tax.(after Exceptional and/or Extraodinary Items)	13.42	19.88	50.32	51.61	72.10
5	Total Comprehensive Income for the period (Comprising Profit/(Loss) for the Period (after Tax) and Other Comprehensive Incoem (after tax)	13.42	19.88	50.32	51.61	72.10
6	Equity Share Capital	300.00	300.00	300.00	300.00	300.00
7.	Other Equity (excluding revaluation reserves)	0.00	0.00	0.00	0.00	0.00
8.	Earning Per Share (of Rs.10 /- each) (not annualised) Basic: Diluted:	0.45	0.66	1.68	1.72	2.40

Note : 1) The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges 'under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The Full format of the Quarterly/Annual Financial Results are available on the Stock Exchange website at www.bseindia.com and company website at www.swarnasecurities.com (2) This financial statement has been prepared in accordance with Indian Accounting Standards (Ind AS), the provisions of the Companies Act, 2013 (the Act), as applicable and guidelines issued by the Securities and Exchange Board of India (SEBI).

Place : Vijayawada
Date : 30-01-2023

By the order of the Board
Sd/-
Managing Director

బీఏఐ నూతన డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి సెంటర్ ఆధ్వర్యంలో బందర్ రోడ్ లో హెూటల్ మినర్వా గ్రాండ్ లో అసోసియేషన్ యొక్క నూతన డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా (రీజనల్ మేనేజర్ సప్తగిరి బ్యాంక్) జె రామకృష్ణ, విశిష్ట అతిథిగా ఎస్ రమేష్(డైరెక్టర్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆఫ్ ఆర్కిటెక్చర్) వారి చేతుల మీదుగా నూతన డైరీ ని ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ 2023 2024 నూతన ఆఫీస్ బేరసును ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ గా టి పానకాలరావు(గోపి), ప్రధాన కార్యదర్శిగా బలివాడ శివకుమార్ పట్నాయక్, కోశాధికారిగా ప్రభు శశాంక్, వైస్ చైర్మన్ గా పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా ఎస్.కే.సంయుద్దీన్ రాజా, కెవిఎస్ఎన్ ప్రసాద్, మేనేజింగ్ కమిటీ అడ్వైజర్ కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పానకాలరావు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికై తామత్తు కృషి చేస్తామని అసోసియేషన్ రంగంలో భవన నిర్మాణ కార్మికులను కావలసిన సేవలను అందిస్తామని అంతేకాకుండా అసోసియేషన్ నూతన భవనానికి నాంది పలుకుతామని చెప్పి తెలియజేశారు. బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఏ నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీఏఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ బి. రంగారావు, పాస్ట్ వైస్ ప్రెసిడెంట్ పి.సౌత్ వి వెంకటేశ్వరరావు, పి రాజబాబు, ఎస్ రాజేంద్ర బి అమర్నాథ్, (నేరెడ్కో అధ్యక్షులు), మాజీ జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్ పూర్ణచంద్రరావు స్టేట్ ఆఫీస్ బేరర్స్ జాయింట్ సెక్రెటరీ టి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్‌లో నున్న విద్యార్థికి కాంశం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) అంతర్ జిల్లాల ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో అండర్-17 కేటగిరిలో విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దాసరి రామ్‌చంద్ శ్రీ ఈశ్వర్‌కు కాంస్య పతకం లభించింది. అండర్-17 బాలుర విభాగం ఫాయల్‌లో కృష్ణాజిల్లా జట్టుకు రాష్ట్రస్థాయిలో మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. ఆ జట్టుకు నున్న హైస్కూల్ విద్యార్థి రామ్‌చంద్ శ్రీ ఈశ్వర్ ప్రాతినిధ్యం వహించాడు. ఈ నెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు కర్నూల్‌లోని మాంటిస్సోరి ఏ క్యాంప్‌లో బాలుర, బాలికల అండర్-14, అండర్ - 17 విభాగాల అంతర్ జిల్లాల ఫెన్సింగ్ పోటీలు జరిగాయి. స్కూల్‌గేమ్స్‌లో పాఠశల విద్యార్థి రామ్‌చంద్ శ్రీ ఈశ్వర్ కాంస్య పతకం సాధించినందుకు ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి పాఠశాలలో సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు క్రీడలలో రాణిస్తున్నారన్నారు. స్పోర్ట్స్ సర్టిఫికెట్ వల్ల భవిష్యత్‌లో విద్యా, ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. పతక గ్రహీత రామ్‌చంద్‌ను ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు ముత్యాల వెంకటేశ్వరరావు, విజయ్ వర్మను కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మణిపాల్‌లో అరుదైన ఈఎన్టీ సర్జరీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ లోని మణిపాల్ హాస్పిటల్స్ లో ఒక సంక్లిష్ట సర్జరీని హెడ్ నెక్, కాక్లియర్ ఇంప్లాంట్, కార్డియోథొరాసిక్ వాస్క్యులర్ సర్జన్లు నిర్వహించారు. డాక్టర్ వి.వి.కె. సందీప్ (కన్సల్టెంట్ ఇఎన్టి, హెడ్ నెక్ సర్జరీ, కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్), డాక్టర్ కొసురు శ్రీనివాస్ బాబు (సీనియర్ కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్ వాస్క్యులర్ సర్జన్) ఈ సంక్లిష్ట సర్జరీని చేశారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ (విజయవాడ) కన్సల్టెంట్ ఇఎన్టీ, హెడ్ నెక్ సర్జరీ, కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ డాక్టర్ వి.వి.కె. సందీప్ మాట్లాడుతూ, "46 ఏళ్ల మహిళ తన మెడలో మెటల్ వైర్, కుడి ఉమ్మడి కరోటిడ్ ఆర్టరీ సూడో అన్యూరిజం కారణంగా వాపు?నొప్పి?జ్వరం, మెడ కదలికలలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరింది. ఆమెను బాగా పరిశీలించిన తరువాత, వివిధ ల్యాబ్ పరీక్షల అనంతరం, రోగికి మెడలో మెటల్ వైర్ ను తొలగించడంతోపాటుగా సాఫెనస్ వైన్ ప్యాచ్ తో ఇన్ఫెక్టెడ్ సూడో అన్యూరిజం కు చికిత్స చేయాల్సిన అవసరం ఉందని నిర్ధారించడమైంది. జనరల్ అనస్థీషియా కింద శస్త్రచికిత్స జరిగింది. తదనంతర సమయంలో ఎలాంటి అసాధారణ సంఘటనలు చోటు చేసుకోలేదన్నారు. 'సర్జరీకి ముందుగా, సర్జరీ అనంతర కాలంలో రోగికి ఇతర చికిత్సలతో పాటుగా బ్లడ్ ప్రోడక్ట్స్ ఇ చ్చారు. రెండో రోజున రోగిని వార్డుకు మార్చారు. నోటి గుండా ఆహారం తీసుకోవడాన్ని అనుమతించారు. రోగి సాధారణ ఆరోగ్యం నిలకడగా ఉంది. ప్రస్తుతం ఆ రోగి సాధారణ ఆహారం తీసుకుంటున్నారు. గదిలో అటూ ఇటూ నడవగలుగుతున్నారు. ఆపరేషన్ గాయం నయమవుతోంది. పోస్ట్ ఆపరేటివ్ టెస్ట్ ఫలితాల ప్రకారం, రోగి బాగా కోలుకుంటున్నారు. తగు సలహాలతో ఆమెను డిశ్చార్జ్ చేశారు" అని డాక్టర్ వి.వి.కె సందీప్ వివరించారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఎంతో నైపుణ్యంతో విజయవంతంగా ఈ సర్జరీ చేసినందుకు గాను డాక్టర్ వి.వి.కె. సందీప్, డాక్టర్ కొసురు శ్రీనివాస్ బాబులకు, రోగి సంరక్షణలో తోడ్పడిన యావత్ వైద్య బృందానికి మా ధన్యవాదాలు తెలియజేశారు. . విజయవాడ, రాష్ట్రానికి చెందిన ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు మణిపాల్ హాస్పిటల్ విజయవాడ కట్టుబడి ఉందన్నారు.

మాతా పితరులకు కళా నీరాజనాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : నాదసంగమం పేరిట సత్యనారాయణపురం శ్రీ సీతారామ కళ్యాణమంటపంలో కళాకారులు, విద్వాంసులు, నాట్యాచార్యులు వారి వారి తల్లి దండ్రుల స్మరించుకుంటూ సంయుక్తంగా నిర్వహించుకుంటున్న భీష్మ ఏకాదశి సప్తాహ మహోత్సవములలో కళా ప్రదర్శనలు మాతా పితరులకు నీరాజనాలర్పిస్తూ సాగాయి. బుర్రా పద్మనాభశర్మ భాగవతులు సుందరకాండ, మొగిలిచర్ల నాగమణి భాగవతారిణి భీష్మ ప్రతిజ్ఞ, తితిదేవస్థానముల అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల అన్నమయ్య సంకీర్తనల గానం, పురాణం విజయలక్ష్మి భాగవతారిణి సుగ్రీవ మైత్రి హరికథా గానములు ఆధ్యాత్మిక,ధార్మిక చింతన కలిగిస్తూ సాగాయి. అరుణోదయ కళా సమితి సమర్పణలో మంజుష శిష్య బృందం కూచిపూడి నాట్యంశములు,బసవరాజు జయశంకర్ సమర్పణలో కమనీయం నాటిక,డాక్టర్ వేదాంతం రాధేశ్యాం శిష్య బృందం చే కూచిపూడి నృత్యాంశములు,తాండవ కృష్ణ నృత్యాలయ సమర్పణలో ఉదయశ్రీ శిష్య బృందం చే కూచిపూడి నాట్యంశములు రమణీయంగా సాగాయి. వయోలిన్ తో డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి,రాజనాల వెంకటప్పయ్యశాస్త్రి, మృదంగంతో కాపవరపు సుబ్బారావు,ఎం నగధరరావు,సుధాకర్,అమ్ముల ఎస్ ప్రసాద్, వేణువుతో కుమార్ బాబు,ఇంద్రకీలాద్రిశర్మ,తబల తో లక్ష్మీనారాయణ తదితరులు సహకారం అందించారు. హరికథా విద్వాంసులకు అన్నమయ్య పరివారం పక్షాన యనమండ్ర వెంకట కృష్ణయ్య నూతన వస్త్రములతో సత్కరించారు.

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : మాదకద్రవ్యాల డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని తిరువూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ భీమరాజు అన్నారు. సోమవారం నాడు గంపలగూడెం లో పోలీస్ ల ఆధ్వర్యంలో గంపల గూడెం లోని విశిష్ట కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గంపలగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వి సతీష్ మాట్లాడుతూ డ్రగ్స్ ను సప్లై చేసిన వారి మీద, వాటిని ఉపయోగించే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ అన్నారు. అలాగే కాలేజీల్లో ర్యాగింగ్ చేసిన, వాహన దారులు రోడ్ రూల్స్ పాటించకపోయిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సతీష్ అన్నారు. అన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండల కేంద్రమైన కంచికచర్ల ఇందిరా కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీటీసీ మాడుగుల మధు, వార్డు మెంబర్లు, వైసీపీ నాయకులతో కలసి సర్పంచ్ వేల్పుల సునీత సోమవారం అంగన్వాడి కేంద్రం ను సందర్శించారు. కొద్దిరోజుల క్రితం అంగన్వాడీ కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా కరెంటు లేక పిల్లలకు గాలి వెలుతురు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంగన్వాడీ టీచర్ వాణి సర్పంచ్ వేల్పుల సునీత దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన సర్పంచ్ వేల్పుల సునీత పంచాయతీ నిధులతో కరెంటు మీటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల మధు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీ వేల్పుల శ్రీనివాసరావు, మాడుగుల ఆంజనేయులు, కావాటి రాంబాబు, గుగులోతు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు చేయి చేయి కలుపుదాం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సహాయం అందించి కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చేయి చేయి కలుపుదామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. కుష్టు వ్యాధి నివారణ అవగాహనకు నిర్వహించే స్పర్శ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కుష్టు వ్యాధి లక్షణాలపై వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలున్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించగలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించవచ్చన్నారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు ప్రతి ఆరోగ్య కేంద్రంలోను ఆరోగ్య కార్యకర్త వద్ద ఎండీటీ మందులను అందుబాటులో ఉంచి ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బందితో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాములై స్పర్శ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం కుష్టు, టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, డీఎం హెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ అధికారి జే.ఉషారాణి పాల్గొన్నారు.

పూజ్య బాపుజీ చూపిన మార్గంలో పయనిద్దాం

అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గంలో పయనించి ప్రజలకు సేవలందిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతి, అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, సోమవారం మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతను నిలిపేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారన్నారు. సర్వజన హితమే నామతమని, అంటరానితనాన్ని నిర్మూలనకే నా జీవితం అంకితమని మహాత్మాగాంధీ తరచు అనేకసార్లు తన మనోభావాలను పంచుకున్నారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గంలో పయనించి ప్రజలకు పారదర్శకమైన సేవలందించి కృషి చేద్దామన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా బాపూజీ ఆశయాలను నేరవేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు..

బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : బీసీ లకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి అన్ని పార్టీలు అమోదించే విధంగా చర్యలు తీసుకొవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ కోరారు.సోమవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యలుపై కేంద్రం ఉదాసీనంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్య విజయవాడలో ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సభలో బీసీల సమస్యలు ని క్షుణ్ణంగా చర్చించామని అందులో ఉన్న సమస్యలపై భవిష్యత్తులో ఆందోళనలకు శ్రీకారం చూడతామన్నారు. ముఖ్యంగా బీసీ కుల గణన చేయాలని,బీసీలకు చట్టసభల్లో యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అనంతరం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పిళ్ళ శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మద్ది శ్రీనివాసరావు నియమిస్తూ వారికి నియామక పత్రాన్ని అందచేశారు.అనంతరం యువజన విభాగం నూతన అధ్యక్షులు పిళ్ళ శ్రీనివాసరావు నివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు ఆర్.కృష్ణయ్య కు,బోను నరేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.తనపై బాధ్యత మరింత పెరిగింది అన్నారు.ఆర్.కృష్ణయ్యపై ఎవరైనా నోరుజారి మాట్లాడితే సహించేది లేదన్నారు.రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమ సంఘాన్ని 26 జిల్లాల్లో మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పోతిన వర ప్రసాద్,యువజన విభాగం నగర అధ్యక్షులు పి.కిరణ్, రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మెండే జ్యోతి,రాష్ట్ర అధికార ప్రతినిధి పట్నాల హరిబాబు,రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు,పిల్లా దినేష్,,ప్రసాద్,కృష్ణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని జీవితం ఆదర్శప్రాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహాత్ముని జీవితం ప్రపంచానికి ఆదర్శప్రాయమని పలువురు వక్తలు నివాళులర్పించారు. సోమవారం సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలోని మహాత్మా గాంధీ దేవాలయంలో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాంపి ళ్ల జయప్రకాష్ ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) అసిస్టెంట్ సూపరింటెండెంట్ దేగ ప్రభాకర్ మాట్లాడుతూ గాంధీజీని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు దేశభక్తితో ఎదగాలని విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ ,ఆల్కహాల్, తదితర మత్తు పదార్థాలకు, దురలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వలన వచ్చే దుష్ప్రభావాలను ఆయన వివరించారు. ప్రణాళికాబద్ధంగా ఉన్నతమైన లక్ష్యంతో విద్యార్థులు ఎదగాలని సూచించారు. ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ చైర్మన్ రాంపిళ్ళ జయప్రకాష్ మాట్లాడుతూ గాంధీజీ అహింస, శాంతి యుత పోరాటంతో మనదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని కొనియాడారు. తమ తల్లిదండ్రులు సర్దార్ రాంపిళ్ళ సూర్యనారాయణ నరసాయమ్మ దంపతులు బ్రిటిష్ వారిపై దాడి చేసేందుకు బాంబులు తయారు చేశారని, అటుపై గాంధీ మార్గం గొప్పతనాన్ని గుర్తించి గాంధీ మార్గంలో వారు పయనించారని చెప్పారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. దేశం మొత్తాన్ని ఏకతాటిపైకి తెచ్చి నడిపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ళ నరసాయమ్మ పాలాభిషేకం చేసి పుష్పమాలవేసి నివాళులర్పించారు. సయ్యద్ అప్పల స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దండాబత్తిన సరళ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు ఈ కాలేజీని నెలకొల్పారని, అతి తక్కువ ఫీజులతో మంచి విద్యను విద్యార్థులకు అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, తమ్మిన హనుమ, సయ్యద్ అప్పలస్వామి కళాశాల పాలకవర్గ సభ్యులు తమ్మిన మారుతి, ఎస్ ఎ ఎస్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రాంపండు నాయక్, పలువురు అధ్యాపకులు,పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సినీ నటి జమునకు సినీ స్వర నీరాజనాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : మహానటి సావిత్రి కళాపీఠం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై సుప్రసిద్ధ సినీనటి జమునకు నీరాజనాలర్పిస్తూ గాయనీ గాయకులు ఆమె నటించిన చిత్రాలలోని పాటలను పాడి వినిపించారు. కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి నేతృత్వంలో కొప్పరపు ఉమాబలరాం,వి కామేశ్వరి,సుధారాణి, బిహెచ్ కామేశ్వరి,విష్ణు ప్రియ,మద్దెల శ్యాంప్రసాద్,డేవిడ్ రాజు,ఆదిరాల జయప్రభు, ఆర్ ఎల్ బి కుమార్ లు నాసరి నీవని, ఏ శుభ సమయంలో,పగడాల జాబిలి,తెలిసిందిలే,ఎంత హాయి ఈ రేయి,మాను మాకును కాను,రివ్వున సాగే,ఈవేళ నాలో,గోదారి గట్టుంది వంటి స్వర సాహిత్యాల వైభవాన్ని చాటే పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు. వీరికి కీబోర్డుతో రవి,తబలాతో ఇజ్రాయిల్ తదితరులు సహకరించారు. వ్యాఖ్యాతగా డాక్టర్ కె ఎ ఆనంద్ వ్యవహరించారు. పాత్ర ఏదైనప్పటికీ పాత్రొచితంగా నటిస్తూ జమున పాత్రకు ప్రాణం పోశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి, తటవర్తి సూర్యనారాయణ, పరుచూరి విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ తెలుగు, తమిళం,హిందీ,కన్నడం చిత్రాలలో ఆమె నటించిన తీరు ప్రత్యేకతను చాటుకున్నాయని అన్నారు. సత్యభామ వంటి కొన్ని పాత్రలు ఆమెకు ఎనలేని ఖ్యాతి తెచ్చి పెట్టాయన్నారు. ప్రారంభంలో ఆమె చిత్రపటానికి పూలు అర్పించి అంజలి ఘటించారు.

కాలువలో గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: వీటీపీఎస్ కాలువలో గల్లంతైన విద్యార్థి మృతదేహం సోమవారం లభ్యమైంది. ఈనెల 28వతేదీన గోల్లపూడికి చెందిన కార్తీక్(16) గొల్లపూడి వైసీపీ కార్యాలయం సమీపంలోని వీటీపీఎస్ ప్రమాదశాత్తు అడుకుంటూ కాలువలోపడిపోయాడు. సమాచారం అందుకున్న భవానీపురం పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రెండు రోజులుగా గాలించారు. మధ్యాహ్నం కాలువలో కార్తీక్ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు భవానీపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీరులపాడు తహశీల్దార్ గా బి.ఆశయ్య

విశాలాంధ్ర-వీరులపాడు: మండల తహశీల్దార్ గా బి.ఆశయ్య వీరులపాడు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు తాసిల్దార్ గా పనిచేసిన జి. విక్టర్ బాబు ప్రమోషన్ పై వెళ్లగా ఆయన స్థానంలో విజయవాడ కలెక్టరేట్ లో పనిచేస్తున్న బి.ఆశయ్య వీరులపాడు మండల తహసీల్దారుగా నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

పద్మశాలీయసంఘం అధ్యక్షునిగా రాంబాబు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పద్మశాలీయసంఘం కార్యవర్గం ఎన్నికను సోమవారం ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా గుడ్డల రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అసోసియేట్ అధ్యక్షునిగా పర్వతం శ్రీవెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా చెరుకు వెంకటముత్యం, కార్యదర్శిగా వెంగల శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా వెంగల వెంకట్రామయ్య, గుడ్డల చెన్నారావు, కోశాధికారిగా లకుం పవన్‌కుమార్, మరో పదిమంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గసభ్యులు భావనారుషి కల్యాణోత్సవం ముగింపు సందర్భంగా సంఘస్తులకు ప్రసాదం పంపిణీ చేపట్టారు. మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ ఎన్నికలో మూడవసారి ప్రస్తుత పాలవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం పట్ల కార్యవర్గసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

భళ...బాలోత్సవం

రెండో రోజు ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలు

నాలుగు జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కాలేజిలో జరుగుతున్న అమరావతి బాలోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో జోష్‌ను నింపాయి. కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం 3,600 మంది విద్యార్థినీ విద్యార్థు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ విభాగంలో జానపద నృత్యాలు, జానపద గీతాలాపన, దేశభక్తి, అభ్యుదయ గీతాలాపన, క్లాసికల్ డాన్స్, లఘు నాటికల్లో చిన్నారులు పాల్గని అలరించారు. అలాగే సైన్సు ఎగ్జిబిషన్‌లో జూనియర్స్, సీనియర్స్, కార్టూన్‌లో జూనియర్స్, చిత్రలేఖనంలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గని తమ ప్రతిభను ప్రదర్శించారు. మెమొరి టెస్ట్‌కు సబ్ జూనియర్స్, జూనియర్స్, కథా రచనలో జూనియర్స్, వ్యాసరచన (తెలుగు), జూనియర్స్, సీనియర్స్, వ్యాసరచన (ఇంగ్లీష్), స్పెల్ బి, మాప్ పోటీలలో జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఆద్యంతం ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు :

అమరావతి బాలోత్సవం ఐదవ పిల్లల పండుగ రెండవ రోజు సోమవారం జరిగిన వివిధ సాంస్కృతికాంశాల పోటీలు జరిగాయి. "నేలమ్మ నేలమ్మ నీకు వేలు వేలు వందనాలమ్మ", "కొండ కోనల్ల నడుమ మల్లెలు", రైతు రైతు రైతో అరుగాలం కష్టించే రైతు అంటూ పిల్లలు చేసిన జానపద నృత్యాలు ప్రేక్షకులను కట్టి పడేశాయి. ఈ నృత్యాలకు జడ్జీలుగా సప్పా శివకుమార్, అనురాధ వ్యవహరించగా, ఆర్గనైజర్‌గా అశోక్ ఆనంద్ కొప్పుల వ్యవహరించారు. "ముద్దుగారే యశోద", "వచ్చేను అలివేలు మంగ", "తాండవ నృత్యగరీ", శివాష్టకం, భావములోన భాగ్యములోన", "దశావతారాలు" వంటి శాస్త్రీయ నృత్యాల పాటలతో చిన్నారులు అద్భుతంగా చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాలకు డాక్టర్ దేవరకొండ చంద్రశేఖర్, శైలశ్రీ జడ్జిలు కాగా ఆర్గనైజర్‌గా సుధాకర్ ప్రత్తిపాటి వ్యవహరించారు. జానపద గీతాలాపనలు, దేశభక్తి గాతాలాపనలు మంత్ర మంత్ర ముగ్ధులను చేశాయి. జానపద గీతాలాపనకు జడ్జిలుగా ఏ మాధురి, బాలరాజు, ఆర్గనైజర్‌గా పి. కామేశ్వరరావు వ్యవహరించారు. కృష్ణలంక సాయి పబ్లిక్ స్కూల్‌కు చెందిన చిన్నారులు 'కరోనా సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులపై' లఘునాటికను ప్రదర్శించి ఆకట్టుకున్నారు, అలాగే మొగల్రాజపురంలోని రిజోనెన్స్ స్కూల్‌కు చెందిన చిన్నారులు యుద్ధంలో సైనికులు వ్యవహార తీరును కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు.

భళా సైన్స్ ప్రదర్శనలు :

బాలోత్సవంలో రెండవ రోజు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు పాల్గని తమ ప్రతిభా పాతవాలను చాటుకున్నారు. గన్నవరం స్రవంతి హైస్కూల్‌కు చెందిన జయ ఆదిత్య విద్యార్థి "హైడ్రాలిక్ ఫుట్‌పాత్" పరికరాన్ని తీర్చిదిద్దాడు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నప్పుడు హైడ్రాలిక్ ఫుట్ పాత్ ఎంతో కీలకంగా పనిచేస్తుందన్నది సారాంశం. మరో ప్రదర్శన హైడ్రాలిక్ ట్రీ షిఫ్ట్ మెషిన్‌ను నూజివీడు కుమార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన సి. హెచ్. హాసిని ప్రదర్శించి అబ్బుర పరిచింది. ఈ మెషిన్ ఉపయోగం ఏమంటే ఇంటిలో చెట్లు ఉంటే ఎవరైనా ఆ ఇంట్లో భవనం నిర్మించదలచుకుంటే ఆ చెట్టును కొట్టి వేయకుండా మరో చోట పెట్టేందుకు షిఫ్టింగ్ చేయవచ్చు. గుంటుపల్లి సెయింట్ ఆన్స్ స్కూల్‌కు చెందిన చిన్నారి ఖాజా జియావుద్దీన్ ఏటీఎం మిషన్ నమూనా తయారుచేసి ఆకట్టుకున్నాడు. చిత్రలేఖనంలో జూనియర్, సీనియర్స్ సుమారు 650 మంది పాల్గని పలు రకాల చిత్రాలను గీశారు. కార్టూన్ గీయటంలోను సత్తా చాటుకున్నారు. బాలోత్సవం రెండవ రోజు ఆద్యంతం పిల్లల ఆనందోత్సాహాల మధ్య హుషారుగా గడిపారు. ఈ కార్యక్రమాలను బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, అధ్యక్షులు ఎస్.పి. రామరాజు, అమరావతి ఆఫీస్ బేరర్స్ పి. మురళీకృష్ణ, జి. జోత్స్న, పారిశ్రామిక వేత్త బాయన వెంకటరావు, గుమ్మా సాంబశివరావు, వెన్నా వల్లభరావు, కె. వెంకట్, ఎ.వి. రామరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించారు.